దేశ వాలీబాల్ పోటీలకు ఎంపికైన బాగింపేట వాసి

విశాలాంధ్ర - వంగర : మండలంలో బాగింపేటగ్రామానికి చెందిన వేపల పవన్ కుమార్ వాలీ బాల్ పోటీల్లో నేషనల్ ప్లేయర్‌గా ఎంపికయ్యారు. ప్రస్తుతం జార్ఖండ్ రాంచీ రాష్ట్రాల్లో వాలీ బాల్‌ఆటల పోటీల్లో పాల్గొని, అక్కడ గెలు పొంది అక్కడ నుండి దేశ స్థాయిజి పోటీలకు ఎంపికయ్యారు. ఈ మేరకు నిర్వాహకులు ఈ విషయాన్ని వెల్లడించారు. నేషనల్ స్థాయి వాలీ బాల్ పోటీలకు ఎంపికైన పవన్‌కుమార్‌ను బాగింపేట మాజీ సర్పంచ్ రెడ్డి గోపాల్ నాయుడు, రెడ్డి మురళీ తదితర పెద్దలు అభినందించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : మంత్రి సంధ్యారాణి వెల్లడి

విశాలాంధ్ర - మెంటాడ : ప్రజా సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తూ వస్తుందని రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. మండలంలోని జక్కువ గ్రామంలో జరిగినపొలంబడి కార్యక్రమం లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ గత ప్రభుత్వం వారి పార్టీ నాయకులు,అనచరులకే సంక్షేమ పథకాలు అందించిందని, అర్హులైన వారు ఉన్నప్పటికీ పథకాలు అందకుండా ప్రజలు ఏన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించేందుకు తెలుగుదేశం ప్రభుత్వం ప్రణాళికలను తయారు చేయడమే కాక ప్రతి ఇంటికి వెళ్లి పథకాలు అందిన విషయం అడిగి తెలుసుకోవడం జరిగుతుంది. నిరుద్యోగులకు ఉపాధి కల్పన అందించేందుకు కృషి జరుగుతుందని 16500 ఉపాధ్యాయ పోస్టులను మెగా డీఎస్సీ ద్వారా భర్తీ చేయడం జరుగుతుందన్నారు . అలాగే కేంద్ర ప్రభుత్వం నుండి పోలవరం నిర్మాణం కొరకు 15 వేల కోట్లు, అమరావతి నిర్మాణం కొరకు 15 వేల కోట్లు వందరోజుల పూర్తి చేసుకున్న పాలనలో కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు సంపాదించుకోగలమని వాటితో రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని, అలాగే గిరిజనుల విద్య కొరకు మెంటాడ మండలంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు కొరకు స్థల సమీకరణ జరిగిందని త్వరలో నిర్మాణాలు పూర్తి చేసుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ఆర్మం.పి.భంజ్ దేవ ప్రత్యేక అధికారిని ప్రమీల గాంధీ. ఎంపీడీవో పి త్రివిక్రమరావు, మండల పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకటరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు రాజశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు గెద్ద అన్నవరం, గొర్లె ముసలి నాయుడు, గ్రామ సర్పంచ్ లచ్చిరెడ్డి సత్యవతి, పలు అధికారులు,పలు గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తాటిపూడిలో 'పొలం పిలుస్తుంది'

విశాలాంధ్ర - గుర్ల : మండలంలో మంగళవారం తాటిపూడి, వల్లపురం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారులు ప్రారంభించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించినందుకు పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ప్రభుత్వం తలపెట్టిందని మండల వ్యవసాయ శాఖ అధికారి తిరుపతిరావు అన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళవారం, బుధవారంలో రోజుకి రెండు గ్రామాల్లో చొప్పున వ్యవసాయ మరియు వ్యవసాయ అనుబంధం శాఖలు గ్రామాల్లో పర్యటించి. వ్యవసాయ విస్తరణ కార్యక్రమాన్ని రైతులకు చేరువ చేయడమే ప్రధాన లక్ష్యం అని వ్యవసాయ శాఖ అధికారి తిరుపతిరావు. గ్రామాల్లో పంట పొలాలను సందర్శించి రైతులకు తగు సలహాలు సూచనలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, పశుసంవర్ధక శాఖ అధికారులు, ఆయా గ్రామ సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

సంక్షేమంతో పాటు రాష్ట్ర సమగ్రాభివృద్ధే సీఎం చంద్రబాబు లక్ష్యం

ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

విశాలాంధ్ర - వేపాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమతో పాటు రాష్ట్ర సమగ్ర అభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. మండలంలోని బొద్దాం గ్రామంలో మంగళవారం ఎంపిడిఓ పట్నాయక్ అధ్యక్షతన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలన వంద రోజులు పూర్తయిన క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రజలకు చేసిన మేలేంటో తెలియజేస్తున్నామన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పరిపాలన ఉంటుందన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చాక మెగా డీఎస్సీ నోటిఫికేషన్, ఏకంగా పెన్షన్ల పెంపు ఓ చరిత్రని కొనియాడారు. ఉద్యోగులకు ఒకటవ తేదీనే జీతాలు ఇస్తున్నామని, కానీ జగన్ ప్రభుత్వంలో ఇలా ఎప్పుడు జరగలేదని దుయ్యబట్టారు. అన్నం పెట్టే రైతులు బాగుండాలని రూ.1452 కోట్ల బకాయిలను చెల్లించామని చెప్పారు.పేదోడికి రూ.5కే అన్నా క్యాంటీన్లను కూటమి ప్రభుత్వం వచ్చాక పుణప్రారంభించామన్నారు. త్వరలో రూరల్ ప్రాంతాల్లో కూడా అన్న క్యాంటీన్ల ప్రారంభం ఉంటుందని చెప్పారు.పిచ్చి తుగ్లకు జగన్ అమలు చేసిన ల్యాండ్ టైటిలింగ్ ప్రభుత్వం వచ్చాక రద్దు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి,మండల ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, గ్రామ సర్పంచ్ ఎర్ర సత్యవతి, సన్యాసిరావు, ఎంపీటీసీ పిల్లా మంగమ్మ,నాయకులు గుంటపల్లి దేముడు నాయుడు, నాగిరెడ్డి ముత్యాల నాయుడు, జనపురెడ్డి శ్రీను,కోట్ని బంగారునాయుడు, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కొరటాం, ఆమెటిలో 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం మంగళవారం కొరటాం, ఆమెటి గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి జి సునీల్ కుమార్, మండల పశువైద్యాధికారి జె నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యంగా గ్రామాల్లో వ్యవసాయ పొలాల్లో ఉన్న పరిస్థితి వరిలో ఉన్న చీడ పీడలు పరిశీలించి రైతులకు సూచనలు చేయడం జరిగింది. అదే విధంగా అనుబంధ శాఖలు పశుసంవర్ధక శాఖ వైద్య అధికారి జె నరేంద్ర కుమార్, గ్రామంలో పాడి పశువులు, గొర్రెలు, మేకలు వాటికి వ్యాధులు రాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా మందులు రైతులకు పలు సూచనలు, మందులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమెటి గ్రామ సర్పంచ్ కే లావణ్య కుమార్, వైస్ సర్పంచి కే రమేష్, అగ్రికల్చర్ అసిస్టెంట్ ఏ సుధీర్ కుమార్ పాల్గొన్నారు.

మరుపల్లి వద్ద రోడ్డు ప్రమాదం

విశాలాంధ్ర - గజపతినగరం : మండలంలోని మరుపల్లి జీడిపెక్కల ఫ్యాక్టరీ వద్ద నేషనల్ హైవేపై మంగళవారం రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ వ్యాన్ డీ కొట్టుకున్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా మరో నలుగురికి స్వల్ప గాయాలు అయ్యాయని గజపతినగరం సీఐ జీవివి రమణ తెలిపారు సంఘటనా స్థలంలో ఎస్సై కే.లక్ష్మణరావు వెళ్లి ట్రాఫిక్ క్లియర్ చేసినట్లు తెలిపారు క్షత గాత్రులను 108 అంబులెన్స్ ద్వారా జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు.

వంద రోజుల పాలనలో ఎంతో అభివృద్ధి

విశాలాంధ్ర - జామి : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి కాగా, ఈ వందరోజులలో అనేక సంక్షేమ పథకాల అమలు జరిగిందని, రాష్ట్ర పురోభివృద్ధి దిశగా పయనిస్తోందని అందరికీ అర్థమయిందని తెలుగు దేశం పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ కార్యదర్శి, క్లస్టర్ ఇన్‌చార్జి మాకిరెడ్డి శ్రీలక్ష్మి అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆమె మండలంలోని రామయ్య పాలెంలో మంగళ వారం ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పనితీరును వివరించారు. కరపత్రాలను పంపిణీ చేసి స్టిక్కర్లును ఇంటింటికి అంటించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జి కిలపర్తి రామసత్యం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవడమే కూటమి లక్ష్యం

విశాలాంధ్ర - భోగాపురం : ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి నాయకులు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టు కోవడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని నెల్లిమర్ల నియోజవర్గ టిడిపి ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. భోగాపురం మండలం సవరవిల్లి లో మంగళవారం ఇది మంచి ప్రభుత్వం 100 రోజుల పాలన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ అభివృద్ధిని ప్రతి ఒక్కరూ గుర్తించాలని అన్నారు. గత ప్రభుత్వంలో వాగ్దానాలు చేసి ప్రజలను విస్మరించారని ఆయన విమర్శించారు. ఇచ్చిన మాట ప్రకారం టిడిపి ప్రభుత్వం ఒకేసారి నాలుగువేల ఫించను అందించిన ఘనత చంద్రబాబుదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు సత్యనారాయణ, వివిధ మండల స్థాయి అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రెల్లివలసలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

విశాలాంధ్ర - పూసపాటిరేగ : రెల్లివలస గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతుల పొలాల్లో క్షేత్ర సందర్శన చేశారు. రైతులకు క్షేత్ర స్థాయిలో వారికి వరిలో కొత్త యాజమాన్య పద్ధతులు, చీడ పీడలు గురించి అవగాహన కల్పించారు. వరిలో దిగుబడులను పెంచే విధి విధానాలపై అవగాహన కల్పించి వ్యవసాయ అనుబంధ శాఖలు అయినటువంటి పశుసంవర్ధక శాఖ, ఉద్యానవన శాఖ, ఇరిగేషన్, మార్కెటింగ్ వారు ప్రతి వారం మంగళ, బుధ వారాల్లో రైతు ముంగిట ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఉదయం 8.30 నుండి 10 గంటల వరకు క్షేత్ర సందర్శన చేసుకొని తిరిగి 10 నుండి 12 వరకు గ్రామసభ నిర్వహించుకుని క్షేత్ర సమస్యలను ను చర్చించుకొని రైతుల సమస్యలు తెలుసుకోటానికి సభ నిర్వహించుకోవడం జరుగుతుంది. ఇందులో గ్రామ సర్పంచ్ ప్రతినిధి ఇజ్జిరౌతు ఈశ్వర్ రావు, ఎంపీటీసీ ప్రతినిధి మహంతి శంకర్ రావు, ఉప సర్పంచ్ గొర్లె రమణ మండల వ్యవసాయాధికారి నీలిమ, వి.ఏ.ఏ అనితా రైతులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం : ఎమ్మెల్యే బేబినాయన

విశాలాంధ్ర - బాడంగి : రైతుల సంక్షేమమే తెలుగు దేశం ప్రభుత్వం ధ్యేయమని ఎమ్మెల్యే బేబీ నాయన అన్నారు. మండలం రేజేరు గ్రామం లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం జరిగింది. దీనికి ముఖ్య అతిధి బొబ్బిలి నియోజకవర్గం శాసన సభ్యులు రంగారావు, మాజీ శాసన సభ్యులు తెంటు. లక్ష్మం నాయుడు పాల్గొన్నారు. రైతు ముంగిట్లో వ్యవసాయం అనుబంధ శాఖల సేవ లందించేలా ప్రభుత్వం ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. రసాయన ఎరువులు వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం చేసేలా వ్యవసాయ శాఖ ప్రణాళిక లతో రైతులకు చేరువ చేయాలని కోరారు.ప్రకృతి వ్యవసాయం లో భాగంగా ప్రస్తుతం పోటాష్ ఎరువు కి ప్రత్యామ్నాయం గా జిల్లేడు ఆకు కషాయం, పురుగులు నివారణకు పలుపత్ర కషాయం వాడుకోవాలని డిపిఓ ఆనంద్ రావు తెలిపారు. వ్యవసాయం లో కూలీల బెడద లేకుండా యాంత్రిక విధానాలు అవలంభించాలని డ్రోన్ సహాయంతో పురుగు మందులు పిచికారీ ప్రయోగాత్మాకంగా ఎడిఎ మజ్జి శ్యామ్ సుందర్ తెలియజేశారు. కార్యక్రమం లో మండల వ్యవసాయధికారి కే. శిరీష, రామారావు, వైస్ ఎంపీపీ బి.రమేష్, మండలం పార్టీ అధ్యక్షులు తెంటూ రవిబాబు, బొంతు త్రినాద్, బొమ్మి జగన్నాథం నాయుడు, గుళిపల్లి రాము,నాయకులు రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు

జిల్లా కలెక్టర్‌ను కలసిన బదిలీపై వెళ్తున్న అధికారులు

విశాలాంధ్ర - విజయనగరం : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లాలోని పంచాయతీరాజ్, గ్రామీణాభి వృద్ధి శాఖల్లో వివిధ హెూదాల్లో పనిచేస్తూ ఇతర జిల్లాలకు బదిలీ అయిన పలువురు జిల్లా స్థాయి అధికారులు మంగళవారం జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్‌ను కలెక్టర్ కార్యాలయంలో కలిశారు. జిల్లాలో డ్వామాలో ఏ.ఓ.గా పనిచేస్తూ జిల్లాపరిషత్ సి.ఇ.ఓ.గా నియమితులైన సత్యనారాయణ, శ్రీకాకుళం జిల్లా డ్వామా పి.డి.గా నియమితులైన సుధాకర్, డ్వామాలో ఏపిడిగా చేస్తూ పశ్చిమగోదావరి జిల్లా పంచాయతీ అధికారిగా బదిలీ అయిన అరుణశ్రీ, అదే జిల్లాకు జిల్లా పరిషత్ సి.ఇ.ఓ.గా బదిలీపై వెళ్తున్న లక్ష్మణ్, విశాఖ జెడ్పీ డిప్యూటీ సిఇఓగా వెళుతున్న రాజ్‌కుమార్ తదితరులు జిల్లా కలెక్టర్‌ను కలిశారు. వారందరినీ జిల్లా కలెక్టర్ అభినందిస్తూ జిల్లాలో వారు అందించిన సేవలను కొనియాడారు. ఆయా జిల్లాల్లో తమకు నియమించిన స్థానాల్లో సమర్ధులైన అధికారులుగా పేరు తెచ్చుకోవాలని అభిలషించారు.

సేంద్రీయ ఎరువులు వాడకంపై రైతుల ప్రత్యేక దృష్టి సారించాలి

విశాలాంధ్ర - దత్తిరాజేరు : రసాయనిక ఎరువులు వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులపై దృష్టి సారించాలని ఏడిఏ మహారాజన్ అన్నారు. మండల కేంద్రంలో గల రైతు భరోసా కేంద్రంలో మంగళవారం ఎంఏఓ గోవిందమ్మ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లేడు ఆకుల కషాయం తయారీ గురించి రైతులకు అవగాహన కల్పించారు. 15 కేజీల జిల్లేడు ఆకులు,20 లీటర్ల దేశీయ ఆవులో తయారు చేసుకోవాలి. తయారుచేసిన మూడు రోజుల తర్వాత ప్రతి పంట మీద పిచికారి చేసుకోవచ్చుని, పోటాస్ కి బదులుగా వాడుకోవచ్చని ఈ జిల్లేడు ఆకుల కషాయం అన్ని రకాల తెగులు నివారించడానికి పనిచేస్తుందని అన్నారు. ఈ కషాయమును రైతులకు ఇవ్వడం జరిగిందని తెలియజేసారు. వరిలో ఎరువుల యాజమాన్యం, చీడ పీడల గురించి వివరించారు. ఈ పంట బుకింగ్, ఈ కేవైసీ, కూడా రైతులందరూ తప్పనిసరిగా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎస్ ఎఫ్ డిపిఎం ప్రకాష్, పశు వైద్యాధికారి డాక్టర్ అవినాష్, డిసిసిబి బ్యాంక్ మేనేజర్ కాగేశ్వరరావు, సర్పంచ్ డోల చంద్రమ్మ, బండి కృష్ణ, మిత్తి రెడ్డి గౌర్నాయుడు, మజ్జి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

30న మహిళా గర్జన

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : సమాజంలో మహిళలపైనా చిన్నారులపైనా పెరిగిపోతున్న దాడులను ప్రతిఘటించేందుకు, ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు వాజీ చానల్ మరియు మహిళా గర్జన కమిటీ సంయుక్తంగా ఈ నెల 30వ తేదీన ఉదయం 9 గంటలకు మహిళా గర్జన అనే పేరుతో కోట జంక్షన్ వద్ద ఒక బృహత్తర కార్యక్రమాన్ని తలపెట్టింది. ఈ నేపథ్యంలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఈ రోజు ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. కోట వద్ద జరిగే కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని, ప్రతీ ఒక్కరూ తమవంతు బాధ్యతగా భావించాలని వాజీ చానల్‌పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో వాజీ చానల్ మేనేజింగ్ డైరక్టర్ గణపతినీడి శ్రీనివాసరావు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ గోటేటి హిమబిందు, గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పాగిరిలో 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర - రాజాం : నేడు రాజాం మండలం పాగిరి గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో జరిగిన "పొలం పిలుస్తుంది" కార్యక్రమంలో పాల్గొని రైతు సోదరులకు భూసార పరీక్షలు, కిసాన్ క్రెడిట్ కార్డు, ప్రభుత్వ సబ్సిడీ ఎరువులు, విత్తనాలు, యంత్రాలు, కనీస మద్దతు ధర, వ్యవసాయంలో నూతన సాంకేతికత జోడించి రైతుల వెయ్యన్ని తగ్గించి పంట ఉత్పత్తిని పెంచేందుకు కావలసిన సూచనలు రైతులకు అధికారులు చేయడం జరిగింది.

రేగిడి : ఖరీఫ్ సీజన్లో వరి పంటలో వచ్చే తెగులు పై రైతులు అప్ర మత్తంగా ఉండాలని ఏవో మురళీ కృష్ణ తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం వెంకంపేట కందిస గ్రామాలలో అధికారులు పర్యటించి రైతులు కు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా రైతులు పంట ప్రణాళిక, విత్తన రకాల ఎంపిక,సూక్ష్మ పోషకాలు లోపాలు సరిదిద్దటం. సేంద్రియ వ్యవసాయం,నెల నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ముఖ్యంగా పంటలు దిగుబడి లో తక్కువ ఖర్చులతో ఎక్కువ దిగుబడులు సాధించటం. వ్యవసాయంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఉపయోగించటం. నెల ఆరోగ్యాన్ని మెరుగు పరచడం. వంటి వాటి గురించి రైతుల కు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసా సిబ్బంది, ఇతర అధికారి సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు పోలీసులు పట్టివేత

విశాలాంధ్ర - బొబ్బిలి : అక్రమంగా ఇసుక రవాణా కాబడుతున్నదని వచ్చిన సమాచారం మేరకు పట్టణ సీఐ. కే.సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, ఎస్.ఐ., ఆర్.రమేష్ సిబ్బందితో ఎం.బూర్జివలస సమీపంలో పెంట వేగావతి నది నుండి గ్రోత్ సెంటర్ కి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్ట ర్లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా రవాణా చేస్తున్న కారణంగా సదరు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి, సదరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు.

రామతీర్థంలో 27 నుంచి పవిత్రోత్సవాలు

విశాలాంధ్ర - నెల్లిమర్ల : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థంలో ఉత్సవాలు జాతరలా నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అక్టోబర్ 3 నుంచి 13వ తేదీ వరకు శ్రీ వెంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఎంతో వైభవంగా నిర్వహి ంచేందుకు దేవాదాయ శాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమలలో బ్రహ్మోత్సవాలు నిర్వహించే విధంగా ఇక్కడ కూడా నిర్వహించనున్నారు. 3వ తేదీన విష్వక్సేనారాధన, పుణ్యాహవచనంతో ఉత్సవాలు ప్రారంభమౌతాయి. 9వ తేదీన స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తారు. 12వ తేదీన పూర్ణాహుతి, చక్రస్నానం, జమ్మివేట తదితర కార్యక్రమాలు జరిపిస్తారు. 13న వెంకటేశ్వరస్వామి వారి పుష్పయాగంతో ఉత్సవాలు ముగుస్తాయని ఈఓ తెలిపారు. రామతీర్థంలో ఈ నెల 27నుంచి 30వ తేదీ వరకు పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ వై శ్రీనివాసరావు తెలిపారు. నాలుగు రోజుల పాటు ప్రతిరోజూ శ్రీమద్రామాయణ పారాయణం, సుందరకాండ హవనములు, దివ్యప్రబంధ సేవాకాలములతో శ్రీరామచంద్ర ప్రభువుకు పవిత్రోత్సవాలు వైభవంగా నిర్వహిస్తామని చెప్పారు. ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

మోతాదుకు మించి ఎరువులు, పురుగుమందు వాడరాదు

మండల ప్రత్యేక అధికారి ఏవీఎస్ జమదగ్ని

విశాలాంధ్ర - డెంకాడ : రైతులు మోదాదుకు మించి ఎరువులు పురుగుమందులు వాడరాదని మండల ప్రత్యేక అధికారి ఏబీఎస్ జమదగ్ని అన్నారు మంగళవారం చొల్లంగిపేట గ్రామంలో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వారి ఇరువురు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇండ్ గ్యాప్ సర్టిఫికేషన్ పొందుటకు ప్రామాణికమైన నిర్దేశిత రసాయన పురుగుమందులు ఎరువులను మాత్రమే వాడాలని మొదటి విడతగా 25 కేజీల డిఏపిం20 కేజీలు యూరియా ఆఖరి దమ్ము పై మరియు రెండవ దఫాగా యూరియా 20 కేజీలు కలుపు తీసిన వారం రోజుల్లో ఒక్కసారి మరియు చిరు పట్టుదశలో 20 కేజీల యూరియాం25 కేజీల పొటాషియం వేసుకోవాలని తెలిపారు వ్యవసాయ అధికారి పి నిర్మల మాట్లాడుతూ 60 రోజుల్లో వరి పంటకు ఇంతవరకు ఎలాంటి పురుగు తెగులు వ్యాధులు గుర్తించలేదని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర రావు గ్రామ సర్పంచి అట్టాడ కృష్ణ విజయనగర పార్లమెంటరీ పార్టీ సెక్రటరీ కలిదిండి పాణిరాజు చొల్లంగిపేట శ్రీను పొలంబడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వెంకట రమణరాజు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - మెరకముడిదాం : మండలంలో సోమలింగాపురం పంచాయతీ వైసీపీ సీనియర్ నాయకులు డిసిఎంఎస్ మాజీ చైర్మన్ సిరిపూరు వెంకట రమణ రాజు (పెదబాబు) జన్మదిన వేడుకలు మంగళవారం నాడు ఆయన స్వగృహంలో అభిమానుల నడుమ ఘనంగా జరిగాయి. మండల నలుమూలలు నుండి వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు విచ్చేసి వెంకటరమణ రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఉదయము నుండి కోలాహలంగా నిర్వహించడం జరిగింది. అనంతరం వైసీపీ నేతలు అభిమానులను నడుమ కేక్ కట్ చేశారు. కేకును అభిమానులు తినిపిస్తూ కేకును పంచుకొని జన్మదిన వేడుకలు ఆనందంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు కోట్ల విశ్వేశ్వరరావు, మండల సీనియర్ నాయకులు తాడ్డి వేణుగోపాలరావు, కెఎస్ఆర్‌కే.ప్రసాద్, తలచుట్ల హరిబాబు, అధిక సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

క్రీడల్లో బాగా రాణించి జాతీయ,అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

విశాలాంధ్ర - చీపురుపల్లి : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ అంతర్జాతీయ స్థాయి కి ఎదగాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు అన్నారు. మంగళవారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రిక్స్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ఆయన అన్నారు. విద్యార్థులు తమలో ఇమిడి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు గ్రిక్స్ క్రీడా పోటీలు దోహదపడతాయి అన్నారు. విద్యార్థులు ఏ విభాగంలో నైపు ణ్యాన్ని కనబరుస్తున్నారు. అనే విషయంపై ఉపాధ్యాయులు పీఈటీలు దృష్టి సారించి ఆదేశిక విద్యార్థులను ప్రోత్సహించాలని ఆయన అన్నారు. ఉత్తమ నైపుణ్యాన్ని ప్రదర్శించుచున్న విద్యార్థులకు ప్రభుత్వ సహాయాన్ని అందించనున్నామని అలాగే రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయికి వెళ్లే విద్యార్థులకు అవసరమైన సహకారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు... ప్రభుత్వ పాఠశాలను విద్యార్థులు ఆయా పాఠశాలలకు విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చే విధంగా క్రీడల్లో రాణించాలని ఆయన అన్నారు. అనంతరం క్రీడామైదానంలో క్రీడాకారులతో పరిచయ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రిక్స్ క్రీడా పోటీలలో పాల్గొనబోయే క్రీడాకారుల ఎంపిక కార్యక్రమాన్ని చీపురుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు... చీపురుపల్లి మండలస్థాయి ఆటల పోటీలు మరియు క్రీడాకారుల ఎంపిక కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి లికిమిడి రామ్ మల్లిక్ నాయుడులి క్రీడాకారులను అభినందించారు. అందరూ మండల స్థాయి నుంచీ రాష్ట్ర స్థాయి వరకు వెళ్లి మీ ప్రతిభను కనబర్చాలని పిల్లలకు సూచించారు. తదనంతరం ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రౌతు కామ నాయుడు. ఆర్‌ఈసి ఎస్ మాజీ చైర్మన్ దన్నాన రామచంద్రుడు. జనసేన పార్టీ చీపురుపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ విసినిగిరి శ్రీనివాస రావు. జడ్పిటిసి వల్లి రెడ్డి శిరీష. చీపురుపల్లి సర్పంచ్ మంగళగిరి సుధారాణి. ఎంపీటీసీ దాలయ్య ఉపాధ్యాయులు విద్యార్థులు పీఈటీలు పాల్గొన్నారు.

హిందూ మనోభావాలు దెబ్బతీయడమే వైకాపా ఎజెండా

బీసీ సెల్ అధికార ప్రతినిధి మరిపి జగన్‌మోహన్

విశాలాంధ్ర - రాజాం : కలియుగ ఆరాధ్య దైవం భారత దేశంలోనే అత్యంత విశిష్టత కలిగిన తిరుమల తిరుపతి శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య మైన ప్రసాదంగా భావించిన లడ్డు తయారీ లో కల్తీ నెయ్యి వాడిన గత ప్రభుత్వం హయాంలో జరిగిన అపచారం అవినీతి యావత్ దేశ వ్యాప్తంగా భక్తులు మనోభావాలు దెబ్బతీయడమేనని మరిపి. జగన్ మోహన్ రావు విమర్శించారు. భగవంతుడు గత ప్రభుత్వం లో జరిగిన అరాచకాలు అన్యాయాలు, దోపిడీలు, దొంగతనాలు, అత్యాచారాలు కు నేడు ఈ వైకాపా పార్టీకి తగిన శిక్ష వేసి పార్టీ మెజారిటీ ను బంగాళా ఖాతం లో కలిపిన తగిన ప్రాయచిత్తం కలగలేదంటే ప్రపంచంలో దేశంలో ఆంధ్రరాష్ట్రంలో ఉన్న ప్రతి తెలుగు ప్రజలను కించపరచడమే నని వ్యక్తం చేసారు. గతంలో మా నాయకుడు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు శ్రీ తిరుమలతిరుపతి వెంకటేశ్వర స్వామి వారి దర్శనం చేసుకున్న సందర్భంలో అలిపిరిలో క్లమోర్ బాంబు లతో నక్సలైట్లు చంపడాని ప్రయత్నం చేస్తే సాక్షాత్తు ఆ స్వామి వారే కాపాడారంటే మా నాయకుడులో భక్తి భావం ప్రజల ఆదరణ నిదర్శనం. ఇంకా నిజమైన పాలన ఈ ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఇవ్వాలని అనేక సంక్షేమ పథకాలను అమలు చేయాలని తద్వారా ఆంధ్రప్రదేశ్ ను గాడిలో పెట్టాలనే సంకల్పంతో చంద్ర బాబునాయుడు ని ఆ వెంకటేశ్వరస్వామి వారి కటాక్షంతో మళ్ళీ ఉమ్మడి కూటమి తరపున అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడుగా గత పాలకులలో చిన్నాభిన్నం అయిన ఆంధ్రప్రదేశ్ ను ఆర్థిక సంక్షోభం నుండి సంక్షేమానికి గాడిలో పెట్టడానికి స్వామి వారి కటాక్షంతో సుపరిపాలన అందించి స్వర్ణాంధ్రప్రదేశ్ గా మార్చాలని కంకణం కట్టుకున్నారని తెలిపారు.మరొక ప్రక్క మా ఉమ్మడి కూటమి నాయకులు జనసేన పార్టీ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ఉంటున్న పవన్ కళ్యాణ్ విమర్శించడం మానుకోవాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని వైకాపా నాయకులు తప్పించుకోలేరని ఇకనైనా వైకాపా నాయకులు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు.

వైన్ షాపు ఉద్యోగుల ఆందోళన

విశాలాంధ్ర - నెల్లిమర్ల : జిల్లావ్యాప్తంగా ఉన్న వైన్ షాపుల్లో పనిచేస్తున్న సూపర్వైజర్లు, సేల్స్ మెన్, సెక్యూరిటీ ఉద్యోగులు స్థానిక ఏపీ బేవరేజస్ కార్పొరేషన్ గోడౌన్ వద్ద మంగళవారం ఆందోళన చేపట్టారు. ప్రభుత్వం నూతన మద్యం విధానం తీసుకొచ్చిన దృష్ట్యా తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. నూతన విధానంతో తమ పొట్ట కొట్టొద్దని అన్నారు. తమ డిమాండ్లతో కూడిన వినతిప త్రం అసిస్టెంట్ మేనేజర్ కు అంద జేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎక్సయిజ్ సీఐ శ్రీనివాస్, నెల్లిమర్ల ఎస్సై గణేష్, సిబ్బంది గోడౌన్ వద్ద బందోబస్తు నిర్వహించారు.

మొదటి 100 రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం : ఎమ్మెల్యే బేబీనాయన

విశాలాంధ్ర - తెర్లాం : మండలం లో కసుమూరు గ్రామం లో మొదటి 100 రోజుల్లోనే "ఇది మంచి ప్రభుత్వం" అనే కార్యక్రమం లో పాల్గొన్న బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయనా. వారితో పాటు మాజీ శాసనసభ్యులు తెంటు లక్ష్మున్నాయుడు, టిడిపి మండల నాయకులు నర్సుపల్లి వెంకట నాయుడు, మాజీ ఎమ్పిపి ప్రతినిధి నర్సుపల్లి వెంకటేష్, ఎమ్‌డిఓ ఎస్.రామకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కుసుమూరు గ్రామ సర్పంచ్ చిలికి. సూర్యనారాయణ మాట్లాడుతూ మా గ్రామానికి ఇటు తెర్లాం వెళ్ళాలన్న, అటు నందబలగ వెళ్లాలన్న పూర్తిగా రోడ్డు లు పాడయిపోయి అధ్వాణంగా తయారు అయ్యాయి అని అన్నారు. అలాగే చిన్న నందబలగ సివడవలస వెళ్లేందుకు బ్రిడ్జి సెంక్షన్ అయ్యిందని, ఎన్నోసార్లు ప్రతిపాదనలు వచ్చాయి అని చెప్పడమే తప్ప శంకుస్థాపన చేసి విడిచి పెడుతున్నారు అని, ఇప్పుడు మీ హయామ్ లో అయినా ఈ బ్రిడ్జి నిర్మాణం తెర్లాం నందబలగ వెళ్లే రోడ్డు పనులు పూర్తి చేసి రవాణా సౌకర్యం కలిగిస్తారు అని మిమల్ని కోరితున్నాము అని ఎమ్మెల్యే కు సర్పంచ్ వివరించారు. అలాగే మా గ్రామం లో త్రాగే మంచి నీటి కుళాయి వీధి పైపుల్లో ఎక్కడికక్కడ నీరు వదిలే టప్పుడు లీక్ అవుతున్నాయి అని, ఎవయినా సమస్యలు వస్తే గ్రామానికి నాలుగు, అయిదు రోజులు నీరు ఉండదు అని ఈ సమస్యలు పై మీరు దృష్టి పెట్టి మా గ్రామ ప్రజలకు రోడ్డు ల సమస్య , మంచి నీటి సమస్య తీరిస్తారు అని మిమ్మల్ని కోరుకుంటున్నామని ఈ సమావేశం లో సర్పంచ్ సూర్యనారాయమణ ఎమ్మెల్యే కు వివరించారు.మాజీ శాసనసభ్యులు తెంటు లక్ష్మున్నాయిడు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వలన రాష్ట్రం అదో గతి పాలయింది అని, ఇప్పుడు ఉన్న చంద్రబాబు నాయుడు పాలనలో గాడి లో పెట్టేందుకు ముఖ్య మంత్రి తీవ్రంగా కృషి చేస్తున్నారు అని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఆర్‌కెకే రంగారావు (బేబీ నాయన) మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పాలనలో దేవుడయినా తిరుపతి వెంకన్న స్వామి దేవాలయం లో లడ్డు ప్రశాదాన్ని అపవిత్రం చేశారని, ఇంకా ప్రజలగ మనం ఎంత అని అన్నారు. అలాగే ఈ గ్రామ సర్పంచ్ చెప్పిన రోడ్ల సదుపాయం, బ్రిడ్జి నిర్మాణం ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్లి త్వరతగతిగా పూర్తి అయ్యేటట్లు చేస్తాను అని ఈ గ్రామ ప్రజలకు రోడ్ల సదుపాయం కలిగించే భాద్యత నా పై ఉందని, తక్షణమే నెరవేరుస్తాను అని ఈ గ్రామ ప్రజలకు నేను హామీ ఇస్తున్నాను అని వివరించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నుంచి టి డి పి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెడికో విద్యార్థిని మృతి

విశాలాంధ్ర - బాడంగి : మండలం డొంకినవలస గ్రామానికి చెందిన మెడికో విద్యార్థి అమృత ప్రమాదంలో మృతి చెందడం తో గ్రామంలో ప్రజలు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. స్థానికలు అందించిన వివరాల ప్రకారం ఏలూరు ఆశ్రం కళాశాలలో ఎం.బి.బి.ఎస్.ద్వితీయ సంవత్సరం చదువు తుంది.ఆదివారం విహార యాత్రకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటినీ ప్రవాహం లో కొట్టికి పోయి మరణించిదని వారు తెలిపారు. దీంతో తల్లిదండ్రులు బాలి శీనువాసరావు తొపాటు కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలు చాలా విచారం చెందారు.

పైడితల్లి అమ్మవారి సినిమాను చెట్టుకు మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర రావు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - డెంకాడ : ఉత్తరాంధ్ర కల్పవల్లి విజయనగరం శ్రీ శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారి సినిమాను చెట్టుకు మంగళవారం మాజీ ఎంపీపీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట పెదతాడివాడ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం : జనసేన నాయకులు యు.పి.రాజు

విశాలాంధ్ర. సంతకవిటీ/రాజాం : కూటమి ప్రభుత్వం 100రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మాజీ మంత్రివర్యులు రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్ ఆదేశాలు మేరకు సంతకవిటి మండలం రామారాయపురం పంచాయతీ లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో జనసేన పార్టీ రాజాం నియోజకవర్గం నాయకులు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి యు.పి.రాజు పాల్గొని సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా నాయకులు యు.పి.రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరిస్తూ ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు.

హైకోర్టు ఉత్తర్వుల మేరకు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసిన రెవెన్యూ సిబ్బంది

విశాలాంధ్ర - శృంగవరపుకోట : విజయనగరం జిల్లా శృంగవరపుకోట లో స్థానిక గాయత్రీ దేవి ఆలయానికి వెనుక గతంలో ఉన్న బాబు చెరువును కొందరు అక్రమ రియల్ ఎస్టేట్ వ్యాపారులు లేఔట్ గా మార్చిన విషయం అందరికీ విదితమే.. ఆ లేఔట్ ను తొలగించి చెరువులను కాపాడాలంటూ పట్టణానికి చెందిన హనుమాల శెట్టి సన్యాసిశెట్టి (నానాజీ) అనే సామాజిక కార్యకర్త హైకోర్టును ఆశ్రయించడంతో హైకోర్టు నుండి వచ్చిన ఉత్తర్వుల మేరకు సర్వే నెం: 505-4%రా, 505-4డీ, 505-4జ%, విస్తీర్ణం 7.25 సెంట్లుకు గౌరవ హైకోర్టు వారు రిట్పిటిషన్ నెం: 142321/2024 నందు వెలవరించిన ఉత్తర్వుల మేరకు యధాతర స్థితిని కొనసాగించుట కొరకు, పై సర్వే నెం.ఎలలో ఎటువంటి క్రయ, విక్రయాలు తదుపరి ఉత్తర్వులు వెలవడినంత వరకు నిషిద్ధం అని హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం శృంగవపుకోట తహసీల్దార్ హెచ్చరిక బోర్డుల ఏర్పాటు చేశారు. దీంతో గతంలో ఆ లేఔట్ లో స్థలాలు కొనుగోలు చేసుకున్నవారు ఆందోళన చెందుతున్నారు.

పోలీసు కార్యాలయానికి రాకుండానే సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు : ఎస్సీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర - విజయనగరం : విజయనగరం జిల్లా పోలీసుశాఖలో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మంగళవారం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎంతో వ్యయ ప్రయాసలతో జిల్లా కేంద్రానికి విచ్చేసి, పోలీసు కార్యాలయంలో తమ సమస్యలను విన్నవించుకొని, వాటి పరిష్కారానికి వేచి చూసే పరిస్థితులకు జిల్లా ఎస్పీ స్వస్తి పలికారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పోలీసు సిబ్బంది సమస్యలను సంబంధిత పోలీసుస్టేషను అధికారి ద్వారా విన్నవించాలని రెండు రోజుల క్రితం సూచించారు. ఇదే అవకాశంగా భావించిన పోలీసు సిబ్బంది తమ సమస్యలను ఒక్కొక్కటిగా సంబంధిత పోలీసు అధికారి ద్వారా జిల్లా పోలీసు కార్యాలయానికి విన్నవించారు. వీటిని పరిశీలించిన జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను పరిష్కరించుటలో భాగంగా సిబ్బందిని జిల్లా కేంద్రానికి రాకుండా వారి పోలీసు స్టేషనులోనే వైర్లెస్ సెట్ వద్ద హాజరుగా ఉండాలని సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ తన కార్యాలయానికి పిలిచి, వివిధ పోలీసు స్టేషనుల్లో పని చేస్తున్న పోలీసు సిబ్బంది సమస్యలను వివరించి, వాటి పరిష్కారాలను సంబంధిత పోలీసు సిబ్బంది జిల్లా పోలీసు కార్యాలయ ఉద్యోగులతో వైర్లెస్ సెట్ లోనే పరిష్కరానికి చర్యలు చేపట్టారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషనుల్లో పని చేస్తూ, వైర్ లెస్ సెట్ వద్ద హాజరుగా ఉన్న పోలీసు సిబ్బందిని సెట్ లోనే పిలిచి, వారి సమస్యను వైర్లెస్ సెట్ లోనే విని, సంబంధిత పోలీసు కార్యాలయ ఉద్యోగితో పరిష్కార మార్గాలను, సమస్య పరిష్కరించేందుకు ఇంత వరకు చేపట్టిన చర్యలను వివరించడం, పరిష్కారానికి ఇంకనూ ఎంత సమయం పడుతుందో తెలిపి, వారి విన్నపం యొక్క ప్రస్తుత స్థితిని జిల్లా ఎస్పీ సమక్షంలోనే వివరించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషనులో పని చేస్తున్న పోలీసు సిబ్బంది తమ సీనియారిటీ, ప్రమోషన్స్, లీవ్స్, జిపిఎఫ్ లోన్స్, ఎపిజిఎలై బాండులు, ఎపిజిఎలై లోన్స్, హెచ్‌ఆర్‌ఎ మంజూరు, మెడికల్ రీయంబర్సుమెంట్ బిల్స్ మంజూరు, ఇంక్రిమెంట్స్, ఇంక్రిమెంట్స్ ఆలస్యం, సరెండరు లీవ్స్ మంజూరు, జిపిఎఫ్ మిస్సింగ్ క్రెడిట్స్, చైల్డ్ కేర్ లీవుమంజూరు, ఇనకం టాక్స్ రికవరీ వంటి విషయాలు గురించి వైర్లెస్ సెట్లోనే జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కు విన్నవించారు. వారి విన్నపాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు కార్యాలయ ఉద్యోగితో వారి విన్నపాలపై చేపట్టిన చర్యలను సిబ్బందికి సెల్లోని తెలియజేసి, పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడంతో పోలీసు సిబ్బంది తమ సంతృప్తిని వ్యక్తం చేసారు. పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ చొరవ చూపడం, సత్వరమే చర్యలు చేపట్టడం పట్ల జిల్లా ఎస్పీగార్కి పోలీసు సిబ్బంది తమ ధన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ ఎ.వి.లీలారావు, డిపిఓ ఎఓ ఇన్చార్జ్ సిఐ ఈ. నర్సింహమూర్తి, కమ్యూనికేషన్ ఇన్స్పెక్టరు శ్రీకాంత్, జిల్లా పోలీసు కార్యాలయ పర్యవేక్షకులు ప్రభాకరరావు, వెంకటలక్ష్మి, జిల్లా పోలీసుకార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సివిల్ సప్లై డైరెక్టర్‌గా గద్దె బాబూరావు

విశాలాంధ్ర - చీపురుపల్లి : ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లయర్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గా మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గద్దె బాబురావు కు నామినేటెడ్ పదవి దక్కింది. ఈ మేరకు మంగళవారం నాడు ప్రభుత్వం ప్రకటించిన కార్పొరేట్ పదవుల జాబితాలో గద్దె బాబురావు స్థానం లభించడం పట్ల తెలుగుదేశం పార్టీ వర్గాల హర్షం వ్యక్తం చేస్తున్నాయి. 1983లో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు సమక్షంలో పార్టీలో చేరిన గద్దె బాబురావు 1991 లో జరిగిన ఆర్‌ఇసిఎస్ ఎన్నికల్లో చైర్మన్గా ఎన్నికయ్యారు. 1994,1999 ల లో చీపురుపల్లి అసెంబ్లీ నుండి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేసి వరుస విజయాలు సాధించారు. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ గా పదవులు కొనసాగించారు. 2004 అసెంబ్లీ ఎన్నికల్లో బొత్స సత్యనారాయణ పై పోటీ చేసి ఓటమి చెందారు. అనంతరం వైఎస్ఆర్సిపి,భారతీయ జనతా పార్టీలలో చేరికొద్ది నెలల పని చేశారు.2024 ఎన్నికల ముందుతెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో తాజాగా జరిగిన ఎన్నికల్లో తన వంతుగా కృషి చేసి పార్టీ గెలుపునకు తోడ్పడ్డారు. ఈ సందర్భంగా గద్దె బాబురావు మాట్లాడుతూ సివిల్ సప్లై విభాగంలో జరుగుతున్న అక్రమాల పట్ల దృష్టి సారించి పరిష్కరిస్తామన్నారు.ఈ సందర్భంగా నామినేట పదవిని ఇచ్చిన చంద్రబాబు నాయుడుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

వచ్చే మూడు రోజుల్లో జిల్లాలో వర్షాలు

అధికారులు అప్రమత్తంగా వుండాలి జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విశాలాంధ్ర - విజయనగరం : జిల్లాలో వచ్చే మూడు రోజుల్లో వర్షసూచనలు వున్నాయని, అధికారులంతా తమ మండలాల్లో అప్రమత్తంగా వుం దాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశించారు. అమరా వతిలోని వాతావరణ కేంద్రం నుంచి అందిన సమాచారం ప్రకారం మంగళ, బుధవారాల్లో జిల్లాలో చాలా ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం వుందన్నారు. అక్కడక్కడ భారీవర్షాలు కురిసే అవకాశం వుందని పేర్కొన్నారు. గురువారం కూడా అధిక ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం వుందన్నారు. అన్ని మండలాల్లోనూ కంట్రోల్ రూంలు తెరచి నిరంతరం అప్రమత్తంగా వుండాలని సూచించారు. జిల్లాలో చెరువులు, కుంటలు నిండి వున్నందున వాటి గట్లు తెగిపోవడం, కట్టల పైనుంచి నీరు ప్రవహించడం వంటి ఘటనలకు అవకాశం వున్నందున వాటిపై నిరంతర నిఘా వుంచాలన్నారు. ప్రజలు ఉధృతంగా ప్రవహించే వాగులు, గెడ్డలు దాటేప్రయత్నం చేయకుండా కాపలా వుంచాలని సూచించారు.

సీతం కళాశాలలో ముగిసిన వర్క్‌షాప్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాల లో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ ,డిప్లొమా రెండవ మూడవ సంవత్సరాల విద్యార్థులకు " పోటీకోడింగ్ వర్క్‌షాప్" ఈనెల 23, 24 తేదీలలో కార్యశాల నిర్వహించారు.ఇందులో విద్యార్థులు ఎంతో ఆసక్తి కనబరచారు. బోధ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ సంస్థ తో అనుబంధించబడిన శిక్షకుడు మహంతి పృథ్వి ఈ కార్యక్రమాన్ని సులభతరం చేశారు,విద్యార్థులు అందరికి " పోటీ కోడింగ్ మీద చక్కగా తీర్చిదిద్ది కోడింగ్ కాంపిటీషన్ లో పాల్గొనేవిధంగా చేసి వారిలో ఆసక్తి పెంపొందించారు, విద్యార్థులు అనేక పజిల్స్ అభివృద్ధి చేశారు, ఈ పోటీకోడింగ్ వర్క్‌షాప్ గురించి విద్యార్థులు తమ అభిప్రాయాలు మరియు అనుభవాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా కళాసాల డైరెక్టర్ డా? మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ ఫుల్ స్టాక్ కోర్సు ద్వారా విద్యార్థులకు వ్యాపారానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవడం, ప్రాజెక్టులను నిర్వహించడం మరియు వివిధ వ్యాపార సందర్భాలలో వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవడం వంటి నైపుణ్యాలను పోటీకోడింగ్ వర్క్‌షాప్ కోర్సు ద్వారా సీతం కళాసాల లో నేర్చుకోవచ్చున్నారు.ఈ సందర్భంగా సీతం ప్రిన్సిపల్ డా? ద్వివేదుల రామమూర్తి మాట్లాడుతూ పూర్తి స్టాక్ కోర్సు ద్వారా విద్యార్థులకు అంతర్జాతీయ మార్కెటింగ్ లలో ఉపాధి అవకాశాలు పొందవచ్చునన్నారు. ఈ సందర్భంగా కృత్రిమ మేధస్సు మరియు డేటా సైన్స్ విభాగాధిపతి డాక్టర్ రాధ మాట్లాడుతూ పోటీకోడింగ్ వర్క్‌షాప్ కోర్సు ద్వారా విద్యా ర్థులలో ఇంటర్‌ఫేస్ డిజైన్ నుండి సర్వర్ సైడ్ స్క్రిప్టింగ్ మరియు డేటాబేస్ మేనేజ్‌మెంట్ వరకు ప్రాజెక్ట్ యొక్క బహుళ అంశాలను హ్యాండిల్ చేయడంలో ఫుల్-స్టాక్ డెవలపర్‌లు నిష్ణాతులు నిర్వహిస్తాదన్నారు. ఈ కార్యక్రమంలో కృత్రిమ మేధస్సు మరియు డేటా సైన్స్ విభాగాధిపతి డాక్టర్ రాధ, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

విశాలాంధ్ర - గరివిడి : స్థానిక గరివిడి శ్రీరామ జూనియర్, డిగ్రీ కాలేజీ ఎదురుగా మంగళవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో కొండ లక్ష్మీపురం గ్రామానికి చెందిన రెడ్డి నవీన్(31) అనే యువకుడిని ఆర్టీసీ బస్సు బలంగా ఢీకొనడంతో తలకు బలమైన గాయం తగిలి అక్కడకు అక్కడ మృతి చెందాడు. మృతి చెందిన యువకుడు కిరాణా సామాన్లు కోసం గరివిడి వెళుతుండగా ఆర్టీసీ బస్సు డ్రైవర్ అజాగ్రత్తగా రావడం వలనె బైక్ ను బలంగా ఢీకొనడంతో యువకుడు మృతి చెందాడిని ఎస్సై బి. లోకేష్ తెలిపారు. తల్లి రెడ్డి కస్తూరి (55) ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. అయన మృతితో ఆ గ్రామంలో విషాదఛాయలు అలు ముకున్నాయి.

అక్రమంగా తరలిస్తున్న బియ్యం పట్టివేత

విశాలాంధ్ర - మెంటాడ : మండలంలో మంగళ వారం ఉదయం అక్రమంగా తరలిస్తున్న బియ్యాన్ని ఆంధ్ర ఎస్ఐ సీతారాం పట్టుకున్నారు. 250 పిడిఎఫ్ రైస్ బ్యాగులు వ్యాన్‌పై తొమ్మిది వేల కేజీలు బియ్యం ఇద్దనవలస గ్రామ సమీపంలో ఆంధ్ర పోలీసులు మాటువేసి పట్టుకున్నారు.ఈఘటనపై కేసు నమోదు చేసి రిమాండ్ పంపించినట్లు ఎస్ఐ సీతారాం తెలిపారు.

వ్యవసాయ రంగం అభివృద్ధి దిశగా సీఎం చంద్రబాబు కృషి

శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర - వేపాడ : రాష్ట్రంలో వ్యవసాయ రైతుల కళ సాకారం చేసేందుకు వ్యవసాయ రంగం అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి అన్నారు. మండలంలోని కేజీపూడి గ్రామంలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి సి.బి యశ్వంత్‌రావు అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమం రైతులకు ఎంతో మేలు చేస్తుందని సాగులో ఎదురవుతున్న ఆటంకాలు, ఇబ్బందులను అధిగమించేందుకు ఇది దోహద పడు తుందన్నారు. వ్యవసాయం అనుబంధ శాఖల అదికారులు ఇందులో భాగస్వామ్యం అవుతారని ప్రతి మంగళ బుధవారాల్లో రోజుకు రెండు గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు బాగుంటేనే రాష్ట్రం దేశం బాగుంటుందన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు బృందం క్షేత్రస్థాయిలో పర్యటిస్తారని, సాగులో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు లోపాలను గుర్తించి అవసరమైన సూచనలు సలహాలు అందిస్తారన్నారు. ఆధునిక సేద్యం దిశగా రైతులు అడుగులు వేసేలా ప్రోత్సహిస్తారన్నారు.ఖరీఫ్ రబీల్లో నాలుగు నెలలు ఈ కార్యక్రమం నిర్వహించాలని ప్రణాళిక ఉంటుందని తెలిపారు. అలాగే సేంద్రియ ఎరువుల తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం జిల్లా అధికారులతో కలిసి పొలం పిలుస్తోంది కార్యక్రమం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి, మండల పార్టీ ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ,మాజీ సర్పంచ్ చల్ల వెంకటరావు,వావిలపాడు మాజీ ఉప సర్పంచ్ గుంటపల్లి దేముడు నాయుడు మాజీ ఎంపీటీసీ గనివాడ వెంకటరావు, నీటి సంఘం ప్రెసిడెంట్ అవగడ్డ పిన్నం నాయుడు, తెలుగుదేశం జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు మహిళలు వ్యవసాయ రైతులు తదితరులు పాల్గొన్నారు.

నూతన పంట విధానంపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర - జామి : నేటి ఆధునిక సమాజంలో సాగు చేసేవిదానంలోనూ అనేక నూతన విదానాలు అమలుల్లోకి వచ్చాయని రైతులు ఆధునీకరించబడిన విదానాలను అవగాహన కల్పించుకోవాలని వ్యవసాయ శాఖ, అనుభందశాఖల అధికారులు రైతులకు సూచించారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం అప్పన్నపాలెం, భీమసింగి గ్రామాలలో ఈకార్యక్రమాన్ని ఎవో వి.కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పొలాలలోకి నేరుగా వెళ్ళి పంటలను పరిశీలించారు. అనంతరం గ్రామంలో సభ నిర్వహించి రైతులతో ముఖాముఖీ మాట్లాడారు. రైతుల సమస్యలకు ఆయా శాఖల అధికారులు పరిష్కారం తెలిపారు. రుణాలకు సంభందించి బ్యాంకర్లు అవగాహన కల్పించారు. భీమసింగిలో జరిగిన రైతుల సమావేశానికి తహశీల్దార్ ఐ. కృష్ణ లత హాజరుకాగా, మండల టీడీపీ ప్రధానకార్యదర్శి దనియాల పైడిరాజు,జొన్నాడ వాసు, అప్పన్నపాలెం సమావేశంలో మాజీ జెడ్‌పిటిసి బండారుపెదబాబులు హాజరయ్యారు.

నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు

విశాలాంధ్ర - రాజాం : ప్రభుత్వ ఐ.టి.ఐ. రాజాం, విజయనగరం జిల్లాలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి శిక్షణా వారి ఉపాధికల్పనలో బాగంగా స్ స్ సి ఇంటర్మీడియట్, ఐ.టి.ఐ. ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సాదించిన వయస్సు 18 నుండి 30 సంవత్సరముల మధ్య ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ యువకులకు తేదీ. 27-09-2024 అనగా శుక్రవారం ఉదయం 9 గంటల నుండి గవర్నమెంట్ ఐ.టి.ఐ., రాజాం, శ్రీకాకుళం రోడ్డు, వరుణ్ మోటార్స్, ఎదురుగా మిని జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుంది. ఈ జాబ్ మేళాకు హెటిరో డ్రగ్స్, ఇన్నోవా పోర్స్, భారత్ ఫైనాన్స్ ఇంక్లుసన్ లిమిటెడ్ మొదలగు 3 బహుళ జాతి కంపనీలు హాజరు అయి అర్హత కల్గిన అభ్యర్థులు వారి కంపనీ లో ఎంపిక చేసుకోవటం జరుగుతుంది.కావున ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు తమ వివరములను స్కిల్యూనివర్స్. ఏపీఎస్ఎస్ఎఫ్సి.ఇన్ వెబ్ సైటు నందు తప్పనిసరిగా నమోదు చేసికొని, రిఫరెన్స్ నెంబర్ తో పాటుగా రెస్యూమ్, ఆధార కార్డ్, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్ మరియు జిరాక్స్, 1 పాస్ పోర్టు సైజ్ ఫోటో ఉదయం 9 గంటలకు జాబ్ మేళా జరుగు ప్రదేశంలో హాజరు కావాలసినదిగా ప్రభుత్వ ఐ.టి.ఐ. రాజాం ప్రిన్సిపాల్ బి.భాస్కరరావు మరియు ఏ.పి.ఎస్.ఎస్.డి.సి జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి నీలం గోవింద రావు కోరడమైనది. మరిన్ని వివరములకు సంప్రదించవలసిన నెంబర్ 7286042743 లేదా టోల్ ఫ్రీ 99888 53335.

శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను జాతరకు మౌలిక సదుపాయాల కల్పనకు ముందస్తు ప్రణాళికలు

విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : అక్టోబర్ 14,15 తేదీలలో నిర్వహించనున్న శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను జాతర మహోత్సవానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ముందస్తు ప్రణాళికలతో సిద్ధం చేస్తున్నామని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య పేర్కొన్నారు. సిరిమానోత్సవంలో ప్రధాన ఘట్టమైన సిరిమాను తరలింపు ప్రాంతాలను ఈరోజు ఆయన పర్యటించారు. సిరిమాను పూజారి బంటుపల్లి వెంకట్రావు, పైడితల్లమ్మ దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి.వి.వి.ప్రసాదరావు, విజయనగరం నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సిరిమాను తరలించే ప్రాంతాలలో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు పరిశీలన చేపట్టారు. జమ్ము ప్రాంతం నుండి రింగ్ రోడ్, ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్, బాలాజీ జంక్షన్, ఆర్ టి సి కాంప్లెక్స్, వనంగుడి, ఎన్ సి యస్, గంటస్తంభం, చదురుగుడి, మీదుగా హుకుంపేట వరకు పర్యటించి ఆయా ప్రాంతాలలో గుంతలను పరిశీలించారు. అక్కడక్కడ చిన్నచిన్న గుంతలు ఉన్నట్లు గుర్తించి వెంటనే గుంతలను పూడ్చాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. సిరిమాను తరలించే సమయంలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య తెలిపారు. పుచ్చలవీధి జంక్షన్ నుంచి ఏర్పాటు చేయనున్న బీటీ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించామన్నారు. ఈ పర్యటనలో విజయనగరం నగరపాలక సంస్థ ఈఈ కే.శ్రీనివాసరావు, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

తిరుపతి లడ్డూపై నిజా నిజాలను నిగ్గు తేల్చి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి : గురాన అయ్యలు

విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమలలో ఇష్టానుసారంగా వ్యవహరించారని జనసేన నేత గురాన అయ్యలు ఆరోపించారు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించే చిన్నపాటి దోషమైన క్షమార్హం కాదన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు లిశ్రీ పవన్ కళ్యాణ్ గారులి చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభవంగా దుప్పాడ శ్రీ క్షేత్రంలో జనసేన ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ కోట్లాది మంది భక్తులు మనోభావాలను దెబ్బతీసేలా తిరుమల లడ్డు ప్రసాదాలు తయారు చేయడం బాధకరమని, భవిష్యత్తులో ఈ తరహా సంఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాటం అశ్విని, పితాల లక్ష్మీ, పి.రవీంద్ర, సిరిపురపు దేవుడు, ప్రసాద్, ఎంటి రాజేష్, ఎమ్. పవన్ కుమార్, వజ్రపు నవీన్ కుమార్, అదబాల వేంకటేష్, యర్ల బాష, వెంకట్రావు, అయ్యప్ప, నాని, శ్రీనివాస్, సురేష్, సాయి, పి.అభిలాష్, పృధ్వీ భార్గవ్, హిమంత్, మహేష్, గారి రమణ, పాలూరి బాబురావు, రీసు అప్పారావు, ఇజ్జాడ సాయికిరణ్, ఎజ్జిపరపు పవన్, దవళ అజిత్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు

విశాలాంధ్ర - జామి : మండల కేంద్రమైన జామిలోని బస్టాండ్‌లో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో వాహన దారుల వేగ నియంత్రణ లేక అనేక ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. నిత్యం వేలాది మంది ఈ బస్టాండ్ గుండా ప్రయాణీలు చేస్తున్నారు. ఈసమస్యను గుర్తించిన మండల టీడీపీ నేతలు స్పీడ్ బ్రేకర్లు వేయాలని నిర్ణయించు కున్నారు. అందులో భాగంగా మంగళవారం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వర్రిరమణ, మండల పార్టీ అధ్యక్షుడు పోలిపర్తి స్వామినాయుడు ఆధ్వర్యంలో బస్టాండ్‌లో ఎస్‌బిఐ సెంటర్ వద్ద స్పీడ్‌బ్రేకర్లను వేయించారు. ఈ కార్యక్రమంలో టీడీపీనేతలు బోనిజీవన్, గొంప శ్రీరామమూర్తి, చొక్కాకుల అప్పన్న పాల్గొన్నారు.

ఎస్ఐను కలిసిన మహిళా పోలీసులు

విశాలాంధ్ర - నెల్లిమర్ల : నెల్లిమర్ల ఎస్సై బి గణేష్ ను స్థానిక స్టేషన్లో నగర పంచాయతీ, మండ లానికి చెందిన సచివాలయ మహిళా పోలీసులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సచివాలయాల పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు మహిళా పోలీసులు సహకరించాలని కోరారు. ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

దావాల పేట గ్రామంలో 'ఇది మంచి ప్రభుత్వం'

విశాలాంధ్ర - గజపతి నగరం : గజపతినగరం మండలం లోని దావాల పేట గ్రామంలో గ్రామ సచివాలయం పరిధిలో మంగళ వారం ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే కార్యక్రమం వి.తిరుపతి రావు ఆధ్వర్యంలో నిర్వహించారు అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తయిన కారణంగా ఎన్నో కార్యక్రమాలను అమలు చేసి ప్రజల సంక్షేమానికి పాటుపడిందని సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమ బాట పట్టించారని రైతులకు ప్రజల ఆరోగ్యాన్ని గుర్తించి నాణ్యమైన మద్యం విద్యార్థులకు స్టూడెంట్స్ కిట్లు అన్ని సదుపాయాలు పెన్షన్లు పెంపు కూటమి ప్రభుత్వం దే అని అన్నారు అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి వందరోజుల పాలన పై ప్రజలకు వివరించి స్టిక్కర్లను అతికించారు ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ సునీల్ సచివాలయ సిబ్బంది మహిళా పోలీస్ రామరాజ్యం విద్యా కమిటీ చైర్మన్ చిన్నారావు టిడిపి నాయకులు పోట్నూరు అప్పలరావు రెడ్డి ప్రసాద్ మిడతాన వేణు దేవుడు చింతాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బీసీల సంక్షేమానికి కృషి : జిల్లా అధ్యక్షుడు కెల్ల శ్రీనివాసరావు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : బీసీల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు బిసి సంక్షేమ సంఘం విజయ నగరం జిల్లా అధ్యక్షులు కెల్ల శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం విజయనగరం జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘ కార్యాలయంలో నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పలువురు సభ్యులకు ఆయన చేతుల మీదుగా నియమక పత్రాలను అందజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు కెల్ల శ్రీనివాసరావును జిల్లా కమిటీ సన్మానించింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కెల్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ విజయనగరం జిల్లాలో బీసీ సంక్షేమ భవనానికి స్థలము, నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు బీసీల కుల గణన జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు..నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ సభ్యులు బాధ్యతగా పని చేసి బీసీ కులస్తుల సంక్షేమానికి కృషి చేయాలన్నారు బీసీ సంక్షేమ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి గోర్లే సూరిబాబు మాట్లాడుతూ రాజకీయ ప్రాధాన్యత లేని బీసీ కులాలకు స్థానిక,సంస్థలు జనరల్ ఎన్నుకల్లో ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తోటపల్లి బుజ్జిబాబు, జిల్లా యువజన అధ్యక్షులు వాళ్లే హరి ప్రసాద్, జిల్లా యువజన కార్యదర్శి అతవ సన్యాసి రావు, యాసరపు పైడన్న,గోవింద్ రాజు, వడిసల శ్రీనివాసరావు, రీసు ఎర్నా యుడు, చెల్లూరి రమణ, సలహాదారు ఆర్.శంకర రావు తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురు వ్యక్తులపై బైండోవర్ కేసు నమోదు

విశాలాంధ్ర - రామభద్రపురం : ఐదుగురు వ్యక్తులపై బైండోవర్ కేసులు నమోదు చేశామని బొబ్బిలి రూరల్ సీఐ నారాయణరావు తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడారు. రానున్న దీపావళి పండుగ సందర్భంగా ముందస్తుగ గతంలో బాణసంచా తయారీదారులపై బైండోవర్ కేసులు నమోదు చేశామని అన్నారు. బాణసంచా తయారీ కి అనుమతి ఉన్న వ్యక్తులు మాత్రమే అమ్మకాలు జరపాలని, అనుమతి లేని వ్యక్తులు అమ్మకాలు జరిపిన, అక్రమంగా నిల్వ ఉంచిన , అలాగేరవాణా చేసిన కేసులు నమోదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై వెలమల ప్రసాద్ పాల్గొన్నారు.

వినూత్నంగా విజయనగరం ఉత్సవాలు : జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర - విజయనగరం : ఈ ఏడాది విభిన్నంగా, వినూత్నంగా విజయనగరం ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోరారు. ఉత్సవాల నిర్వహణపై కమిటీ సభ్యులు, జీవితకాల సభ్యులతో కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం సమావేశాన్నికలెక్టర్ నిర్వహించారు. అధికారులు, జీవితకాల సభ్యులు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. నాలుగు రోజుల్లో కార్యక్రమాలను ఖరారు చేయాలని సూచించారు. ఉత్సవాలకు పలువురు ప్రముఖులు వచ్చే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా భారీ స్థాయిలో ఏర్పాట్లను చేయాలని చెప్పారు. ఉత్సవాలను నిర్వహించేందుకు నిర్ణయించిన వేదికలు, ఏర్పాటు చేసిన కార్యక్రమాలు, అక్కడ చేయాల్సిన ఏర్పాట్లుపై చర్చించారు. అక్టోబరు 13న ఉత్సవాల ప్రారంభ ర్యాలీని శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయం నుంచి ప్రారంభించి, అయోధ్యా మైదానం వరకు నిర్వహించాలని, ప్రారంభ కార్యక్రమాన్ని అయోధ్యా మైదానంలోనే ఏర్పాటు చేయాలని సూత్రప్రాయంగా నిర్వహించారు. ఈ ర్యాలీని వివిధ జానపద కళారూపాలతో, సుమారు 15వేల మందితో గొప్పగా నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. అయోధ్యా మైదానంలో ప్రారంభ కార్యక్రమంతోపాటు 13, 14 తేదీల్లో రెండు రోజులు సాయంత్రం మెగా కల్చరల్ ఈవెంట్‌ను నిర్వహిస్తామన్నారు. అలాగే ఇక్కడే పెట్‌షో కూడా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మహారాజా సంగీత, నృత్య కళాశాలలో ఫ్లవర్ అండ్ ఫ్రూట్‌షో, కోటలో వైజ్ఞానిక, స్టాంప్స్, నాణేల ప్రదర్శన, గురజాడ కళాభారతిలో నాటక ప్రదర్శన, విజ్జీ స్టేడియంలో క్రీడాపోటీలు, రాజీవ్ స్టేడియంలో హెలీకాప్టర్ రైడ్, ఆనందగజపతి కళాక్షేత్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు, బొంకులదిబ్బ వద్ద సురభి నాటక ప్రదర్శన, కోట ముందు భాగంలో పులివేషాల ప్రదర్శన, ట్యాంకుబండ్ రోడ్డు మాన్సాస్ గ్రౌండ్‌లో సారస్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ వేదికల్లో కార్యక్రమాలను చర్చించిన అనంతరం, కొత్తగా లయన్స్ క్లబ్‌లో జానపద కళల ప్రదర్శన, ఎంఆర్ లేడీస్ రిక్రియేషన్ క్లబ్‌లో కవిసమ్మేళనాలు, ఆధ్యాత్మిక కచేరీలను నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్, డిఆర్‌ఓ ఎస్‌డి అనిత, విజయనగరం ఆర్‌డిఓ ఎంవి సూర్యకళ, బొబ్బిలి ఆర్‌డిఓ ఎ.సాయిశ్రీ, కమిటీల అధికారిక సభ్యులు, అనధికార సభ్యులు, లైఫ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య కళాశాలలో ఘనంగా జాతీయ సేవా పథక దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - గరివిడి : స్థానిక పశు వైద్య కళాశాల, గరివిడి నందు ఈరోజు జాతీయ సేవా పథక దినోత్సవ వేడుకలను కళాశాల అసోసియేట్ డీన్ డా. మక్కెన శీను వారి అధ్యక్షతన ఘనంగా జరుపబడినవి. వారు ఈ దినోత్సవం గురించి మాట్లాడుతూ విజ్ఞానంతో పాటు విధ్యార్ధులకు సమాజం పట్ల భాధ్యత మరియు సేవా గుణం కలిగి ఉండాలని తెలిపారు మరియు ఎన్ఎస్ఎస్ డే నినాధం "నాట్ మీ బట్ యు" యొక్క ప్రాముఖ్యతను తెలియచేసారు, ప్రతి వ్యక్తి సంక్షేమం సమాజ శ్రేయస్సు పై ఆధారపడి ఉంటుంది కాబట్టి ప్రతి విద్యార్థి సమాజ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిధి శ్రీ. లోకేశ్వర్ రావు గారు, యస్. ఐ., గరివిడి వారు మాట్లాడుతూ యువతలో నాయకత్వ లక్షణాలు పెరగటం వలన ఆత్మవిశ్వాసం మరియు బృంధంతో కలిసి పనిచేసే వ్యక్తిత్వం మెరుగు పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిధి శ్రీ. ఆర్. వి. కె. దుర్గా ప్రసాద్ గారు మాట్లాడుతూ గరివిడి పశువైద్య కళాశాల వారు చేయుచున్న విభిన్న జాతీయ సేవా కార్యక్రమాల గురించి కొనియాడారు. అనంతరం వారు స్వప్రయోజనం ప్రజాసేవను అధిగమించినప్పుడు సమాజం అవినీతి భారంతో కుప్పకూలిపోతుందని తెలిపారు. యువతను చైతన్యవంతంగా మార్చే ప్రయత్నంలో ఎన్ఎస్ఎస్ సహాయ పడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన డా. ఎన్. ఝాన్సి రాణి, పెథోలజిస్ట్ గారు మాట్లాడుతూ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు వారి సిలబస్ తో పాటు సమాజ సేవలో కూడా భాగస్వాములు కావాలని తెలిపారు. జాతీయ సేవా పథక దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ సేవా పథక వారోత్సవాలను (తేది: 18-09-2024 నుండి 24-09-2024 వరకు) కళాశాల నందు వివిధ కార్యక్రమాలను జరిపారు. వారోత్సవంలో భాగంగా కొండలక్ష్మిపురం గ్రామం నందు పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటటం మరియు అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సంధర్భంగా గరివిడి మరియు చీపురుపల్లి మండలాలలో ఉన్న డిగ్రీ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులకు రచన, వక్తృత్వం మరియు పోస్టర్ తయారీ వంటి అంశాలపై పోటీలను నిర్వహించి ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ప్రతిజ్ఞను తీసుకున్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు స్కార్ఫ్ మరియు బ్యాడ్జిలను అందచేశారు. చివరగా విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ నినాదంతో కూడిన వివిధ కళలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డా.సుధారాణి, విద్యార్థి సంబంధ వ్యవహారాల అధికారి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. షేక్ మస్తాన్ బి, డా. జి. యస్. హరిత, డా. యస్. గంగు నాయుడు, బోదన, బోదనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని వేడుకను దిగ్విజయం చేశారు.

నూతన వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన అవసరం

విశాలాంధ్ర - మెరకముడిదాం : మండలంలో గల మంగళవారం నాడు గరుగుబిల్లి పంచాయతీలో పొలం పిలుస్తోంది అనే కార్య క్రమంలో చీపురుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీడపీడల నివారణ, ఎరువులు మరియు పురుగుల మందులు యాజమాన్యం గూర్చి రైతులకు శాస్త్రవేత్తలతో అవగాహన కల్పించారు. ప్రతి మంగళ, బుధవారంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గోడ పత్రికలను ఆవిష్కరించారు. వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంటలో ఆకు ముడత, దోమపోటు మొదలగు తెగుళ్ళ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాడ్డి సన్యాసినాయుడు కుచ్చర్లపాటి త్రిమూర్తులు రాజు, సీనియర్ నాయకులు కోట్ల మోతి నాయుడు, తాడ్డి చంద్రశేఖర్ కే ధనంజయ, జనసేన పార్టీ నాయకులు విజిని గిరి శ్రీనివాసరావు, మండలమండల జనసేన పార్టీ అధ్యక్షురాలు రౌతు కృష్ణవేణి నాయుడు, మండల బిజెపి అధ్యక్షులు సరిదిరామనాయుడు, తహసిల్దార్ అజూ రఫీ జాన్, ఎంపీడీవో రత్నం, విస్తరణ అధికారి పుష్పారావు డిఎటిసి లక్ష్మణ్,ఎడిఎ ఎన్. కోటేశ్వర రావు, వ్యవసాయ శాఖ అధికారిని శ్రావణ్ తేజ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి

విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్రప్రదేశ్ 2047సాకారంలో అమూల్యమైన సలహాలను, సూచనలు ఇవ్వాలని కోరారు. ఈరోజు 11వ డివిజన్ కాట వీధి పార్క్ వద్ద జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం రూపొందించిన కరపత్రాలను ప్రజలకు అందించి, స్టిక్కర్లను అతికించారు. వంద రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన ప్రజాహిత కార్యక్రమాలను వివరించారు. పార్క్ ప్రాంతంలో మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజా వేదికపై నుండి ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 100 రోజుల తన పాలనలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమాన్ని అమలు చేస్తున్న వైనం అభినందనీయమని అన్నారు. సంక్షోభం నుండి సంక్షేమం దిశగా ఆయన అందిస్తున్న సుపరిపాలన ప్రజలకు వివరించాలన్న ఉద్దేశంతో రూపొందించిందే ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం అని అన్నారు. మెగా డీఎస్సీ ని విడుదల చేయడంతో పాటు ప్రతి నెల ఒకటో తేదీన 4000 రూపాయలు పెన్షన్ అందిస్తున్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 లో భాగంగా ప్రజా సూచనలను సలహాలను స్వీకరిస్తున్నట్లు చెప్పారు. సమర్థవంతమైన సూచనలు ఇచ్చి స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనలో భాగస్వామ్యం అయ్యేందుకు గర్వపడే విధంగా సలహాలను ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయనగరం నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది, తెదేపా నాయకులు ఐవిపి రాజు, ప్రసాదుల వరప్రసాద్,చుక్క రాజు పాల్గొన్నారు.

సాయి ఆస్పత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : పట్టణంలోని సాయి ఆస్పత్రిలో అరుదైన శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించారు. ఈ చికిత్సకి సంబంధించి మంగళవారం ఆస్పత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆసుపత్రి నిర్వహకులు డాక్టర్ ఏ శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ మూడు రోజుల క్రితం కడుపులో తీవ్రంగా నొప్పి రావడం తో శ్రీకాకుళం జిల్లా సంతకవిటి కి చెందిన అవివాహిత యువతి (25) తమ ఆసుపత్రిలో చేరిందన్నారు. ఈమెకు స్కానింగ్ చేసి చూడగా గర్భాసంచిలో కాయ కనిపించిందని, దీనినికోత,కుట్టు లేకుండా లేపరోస్కోపి విధానం ద్వారా కణితి తొలగించి విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించడం జరిగిందన్నారు. ఈమె రెండు రోజుల్లో కోలుకొని ఆసుపత్రి నుంచి ఆరోగ్యవంతంగా డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు. సుమారు లక్ష 50 వేల రూపాయలు మేర ఖర్చుఅయ్యే ఈ శస్త్ర చికిత్సను సాయి ట్రస్ట్ ద్వారా కేవలం 30 వేల రూపాయలకే చేయడం జరిగిందని, పేద, మధ్యతరగతి వర్గాల వారికి డబ్బుతో నిమిత్తం లేకుండా ఈ శస్త్ర చికిత్సలు సాయి ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఆపదలో ఉన్నవారు ఎటువంటి అరుదైన చికిత్స అయినా వారు డబ్బుకు భయపడకుండా తమ ఆసుపత్రికి వచ్చి చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో చికిత్స నిర్వహించిన స్త్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ కట్టమూరి సింధూరి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించిన డాక్టర్ కట్టమూరి సింధూరిని పట్టణానికి చెందిన స్పార్క్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు పట్నాల భవాని, ఉపాధ్యాయుడు ఈశ్వరరావు తదితరులు సత్కరించారు.

వరదబాధితులకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : విజయవాడ సింగనగర్ వరద బాధితులను ఆదుకునేందుకు జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ తీర్మానం చేశారు. మంగళవారం స్థానిక ఆర్యవైశ్య సంఘం భవనంలో సంఘం అధ్యక్షుడు చెరుకూరి నాగరాజు (కుంకాల పండు) ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులు మొదటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మండల స్థాయిలో సంఘాలను బలోపేతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం ద్వారా చేయబోతున్న కార్యక్రమంలు ఒక ప్రణాళిక రచించి సభ్యులకు తెలియజేస్తామని అన్నారు. కార్యదర్శి డిమ్స్ రాజు మాట్లాడుతూ శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవంను ప్రభుత్వం నిర్వహించేందుకు జి.ఓ.విడుదల చేయడం పట్ల కృతజ్ఞతలు తెలియజేసారు. విజయవాడలో సింగనగర్ వరద బాధితులకు రూ 75 వేలు రూపాయలు అందజేయబోతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలవెల్లి శేఖర్, దాలయ్యశెట్టి, బలభద్రుని నానాజీ, వెత్సా సత్యన్నారాయణ మూర్తి,మాచర్ల చంద్రశేఖర్ గుప్తా, కాపుగంటి శ్రీనివాసరావు, సముద్రాల నాగరాజు, మండవిల్లి వెంకటరాజు,చెన్నా బుచ్చి జనార్ధనరావు, రత్నారావు, కృష్ణారావు, బి.వెంకటరావు,మురళీ కృష్ణ,పెదబాబు వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

గో సంరక్షణకు మహిళలు ముందుకు రావాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : గోసంరక్షణ, జంతు సంక్షేమం కోసం వాటి హక్కులను కాపాటానికి మహిళలు ముందుకు రావాలి అని ఆంధ్రప్రదేశ్ గోసంరక్షణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు "జీవబంధు" లోగిశ రామకృష్ణ అన్నారు. మంగళవారం జిల్లా గోసంరక్షణ సమాఖ్య కార్యాలయంలో లో జరిగిన విజయనగరం పట్టణ మహిళా కమిటి ఎన్నికల కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్రంలో మహిళా విభాగం ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నందున మొదటిసారిగా విజయనగరంలో మహిళలు గ్రామాల్లో,పట్టణల్లో గోవుల వలన వచ్చే పాలు, పెరుగు అమ్ముకుని లక్షలు సంపాదిస్తున్నరాన్నారు పట్టణంలో జరిగే గో హత్యలుకు వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాన్నారు అన్నారు పట్టణ అధ్యక్షుడు మద్దిల సొముబాబు మాట్లాడుతూ పట్టణంలో విచ్చల విడిగా మాంసం విక్రయకేంద్రాలు జరుగుతున్నా మున్సిపల్ అధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. హెూటల్స్ నందు నిలువ మాంసం అమ్ముతున్నా పట్టించుకోవడంలేదు అన్నారు. అనంతరం పట్టణ మహిళా కమిటి ఎన్నిక జరిగింది,గాజులరేగకు చెందిన చెన్నా తులసిని అధ్యక్షరాలుగా ఏన్నుకున్నారు ఆమెను పూల మాలలతో, భోకేలతో, పూలు జల్లి అభినందించారు. ఉపాధ్యక్షురాలిగా సోము నందిని, ప్రధానకార్యదర్శిగా కోరాడ మాదురి యాదవ్, ఆర్గనైజింగే సెక్రటరిగా. ఏలూరి రమణమ్మ, జాయింట్ సెక్రటరిగా పెందుర్తి సంతోషి సహాయ కార్యదర్శిగా పాడిసులోచన, కోశాధికారిగా భౌరిశెట్టి ప్రసన్న, అధికారప్రతినిథిగా పొడుగు సత్యను మరిము కార్య వర్గ సభ్యులుగా మరో 8మందిని ఎన్నికయ్యారు. వారితో ప్రమణస్వీకారం చేయించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కే.వి. ఆర్. సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యాక్షులు ఉప్పాడ పైడితల్లి, జిల్లా కార్య వర్గ సభ్యులు కరక వెంకటరమణ, గుమ్మడి అభిషేక్, నీలాపు దేవి గండికోట శాంతి, చింతల పూడి రూపవతి, ఇమంది రాజేశ్వరి, చొప్ప చిట్టి లక్ష్మి మరో 20 మంది పాల్గొన్నారు

అధిక దిగుబడులు సాధించాలి : కర్రోతు బంగార్రాజు

విశాలాంధ్ర - భోగాపురం : వరి సాగు చేసే రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటించినట్లయితే నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చునని నెల్లిమర్ల టిడిపి ఇంచార్జి కర్రోతు బంగార్రాజు అన్నారు. సవరవిల్లి పంచాయతీలో మంగళ వారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అతను మాట్లాడుతూ వరి సాగులో పెట్టుబడులు తక్కువగా పెట్టి నాణ్యమైన దిగుబడి సాధించే విధంగా రైతులు కృషి చేయాలని అన్నారు. సరైన సమయంలో ఎరువులు పురుగుమందులు ఉపయోగించడం వలన అధిక దిగుబడులు కూడా సాధించవచ్చున్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు అన్నివేళలా అందుబాటులో ఉండాలని సూచించారు. జెడి డాక్టర్ వై.వి రమణ మాట్లాడుతూ వ్యవసాయంతో పాటు పాడి కూడా రైతులకు అదనపు ఆదాయం అందిస్తుందని అన్నారు. ప్రతి ఇంటికి కనీసం రెండు ఆవులు లేదా గేదలు కానీ ఉంటే నెలకు 10 వేలు నుండి 15వేలు ఆదాయం అదనంగా పొందవచ్చు అని అన్నారు. పశువులలో వచ్చే వ్యాధులు గుర్తించి సకాలంలో పశు వైద్యాధికారిని సంప్రదించాలన్నారు . అనంతరం మండల వ్యవసాయ అధికారి హరికృష్ణ మాట్లాడుతూ పొలం పిలుస్తుంది కార్యక్రమం ప్రతి మంగళవారం, బుధవారం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఆయా రోజుల్లో గ్రామ వ్యవసాయ సహాయకుడు ఉదయాన్నే పొలాలను సందర్శించి, రైతులకు వారు పండిస్తున్న పంటలపై సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కావున రైతులు అందరూ పొలం పిలుస్తుంది కార్యక్రమానికి హాజరు అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ, పశు సంవర్ధక సహాయ సంచాలకులు ఉమాశంకర్ మహాపాత్రో, ఎం డి ఓ అప్పలనాయుడు, ఎం ఆర్ ఓ సురేష్ వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

తాటిగూడ, గెడ్డపువలసలో 'పొలం పిలుస్తుంది'

విశాలాంధ్ర - గరివిడి : తాటిగూడ, గెడ్డపువలస గ్రామంలో లిపొలం పిలుస్తుందిలి అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ ప్రోగ్రాం రాష్ట్రం మొత్తం ప్రారంభించడం జరిగింది. ఇది ప్రతి వారం లో మంగళవారం మరియు బుధవారం లో ప్రతి మండలంలో రెండు గ్రామాలు చొప్పున మనం నిర్వహించాల్సి ఉంటుంది అందువలన గెడ్డపువలస మరియు తాటిగూడ గ్రామాలలో నిర్వహించడం జరిగింది రేపు అనగా 25/9/2024 న కోడూరు మరియు దువ్వాం గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుంది. ఇందులో వ్యవసాయ మరియు వ్యవసాయ అనుబంధ శాఖలు అయిన ఉద్యానవన శాఖ మరియు పశుసంవర్ధక శాఖ వారు హాజరు అయ్యి రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుంది. ఈ ప్రోగ్రాంలో ముందుగా క్షేత్ర సందర్శన చేసి రైతు పొలంలో ఉన్న తెగుళ్ళు మరియు పురుగుల, పంట యొక్క పెరుగుదల గమనించి సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుంది...అలాగే క్షేత్ర సందర్శన తర్వాత రైతులతో మీటింగ్ నిర్వహించి రైతులకి కావాల్సిన సలహాలు ఇవ్వడం జరుగుతుంది,అలాగే సమస్యలు తెలుసుకుని పరిష్కరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం ఖరీఫ్ లో 4 నెలలు రబీ లో 4 నెలలు నిర్వహించడం జరుగుతుంది.ప్రతి మంగళవారం మరియు బుధవారం లో రోజుకి రెండు గ్రామాలు చొప్పున నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మిగతా శాఖలు వారి సిబ్బంది మరియు వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

అనాధ వృద్ధాశ్రమంలో ఉచిత వైద్యశిబిరం

విశాలాంధ్ర - రాజాం : రాజాం దరి కొండంపేటలో గల అనాధ వృద్ధాశ్రమంలో మంగళ వారం నాడు ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో హైదరాబాద్ కు చెందిన ప్రముఖ డా..కె కరు ణాకర్ రోగులకు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించి రోగులకు అవసరమయిన మందులను పంపిణీ చేశారు.

నేడు వేపాడ మండల సర్వసభ్య సమావేశం

ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు

విశాలాంధ్ర - వేపాడ : వేపాడ మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించడం జరుగుతుందని మండల పరిషత్ అధ్యక్షుడు దొగ్గ సత్యవంతుడు(సతీష్) తెలిపారు. బుధవారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో నిర్వహించబడే ఈ సర్వసభ్య సమావేశానికి, ముఖ్య అతిథిగా ప్రియతమ నాయకులు ఉమ్మడి విజయ నగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను)హాజరవుతారన్నారు. కావున ఈ సర్వసభ్య సమావేశానికి మండలంలో ఉన్నటు వంటి జడ్పీటీసి ఎంపీటీసీలు సర్పంచులు ఆయా శాఖల అధికారులు అందరూ పాల్గొనవలసిందిగా ఆయన కోరారు.

ఘనంగా పౌష్టికారోత్సవాలు

విశాలాంధ్ర - డెంకాద : మండలంలోని రఘుమండ అంగన్వాడీ కేంద్రం లో పౌష్టి వారోత్సవాలు మంగళవారం ఐసిడిఎస్ అక్కివరం కస్టర్ పరిధిలో ఐసిడిఎస్ టి ఎస్తేరు రాణి అధ్యక్షతన పౌష్టికార వాత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీలకు పౌష్టికాహారం అందిస్తూ చిన్నారుల యోగక్షేమాలు కూడా ఆటపాటల ద్వారా తీర్చిదిద్దుతున్న విషయం గుర్తు చేశారు అంగన్వాడీ కేంద్రాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతూనే గర్భిణీలకు పారదర్శకంగా పౌష్టికాహారం అందిస్తూ ఉత్తమ సేవలను అందిస్తున్నామని అన్నారు అనంతరం గర్భిణీలకు అంగన్వాడి సూపర్వైజర్లతో పాటు కార్యకర్తలు ఆశ వర్కర్లు సీమంతాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గర్భిణీలు ఆశా వర్కర్లు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ అభివృద్ధిపై దృష్టి సారిస్తున్న కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర - చీపురుపల్లి : రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి సంక్షేమం రెండింటినీ సమాంతరంగా తీసుకెళుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లి అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని నిమ్మలవలస గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆధునిక వ్యవసాయ పంటను పరిశీలించారు. అధునాతన పద్ధతి ద్వారా సాగు చేస్తున్న వరి పంటను సాగు చేసిన విధానాన్ని ఆయన పరిశీలించి నూతన పద్ధతులను రైతులు అవలంబించేలా మరిన్ని చర్యలు తీసుకోవాలని అధికారులతో ఆయన సమీక్షించారు. అనంతరం నిమ్మలవలస గ్రామంలో నిర్వహించుచున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.. వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం అవలంబించిన అమలు జరిపిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. వలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఇసిఎస్ మాజీ చైర్మన్ దన్నాన రామచంద్రుడు తెలుగుదేశం పార్టీ చీపురుపల్లి మండల శాఖ అధ్యక్షుడు రౌతు కామ నాయుడు నిమ్మలవలస తెలుగుదేశం పార్టీ నాయకుడు వర్మ , ఆరతి సాహూ, సబ్బి సోనియా. గడే సన్యాసప్పలనాయుడు . తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని పెద నడి పల్లి గ్రామంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఓటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇచ్చిన హామీ మేరకు మూడు నెలల బకాయి 3000 కలిపి ?7,000 పెన్షన్ పంపిణీ చేసిందని ప్రతినెలా ఒకటో తేదీకే నాలుగు వేల రూపాయలు పెన్షన్ పంపిణీ చేస్తున్నామని ఆయన అన్నారు, గడచిన ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా తీలేని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం యువత నడ్డి విరిచిందనన్నారు. ఇచ్చిన మాట మేరకు మెగా డీఎస్సీ పై సంతకం చేశారన్నారు.. పేదల కడుపు నింపేందుకు, నిరుపేదల ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్లను ప్రారంభించామన్నారు. ప్రకృతి వైపరీత్యాల వలన, అకాల వర్షాల వలన నష్టపోయిన ప్రజలకు, సకాలంలో సదుపాయాలు కల్పనతో పాటు పునరావాస ఏర్పాట్లను కూడా చేస్తూ కూటమి ప్రభుత్వము ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఆదుకుందన్నారు.. త్వరలోనే మహిళలకు గ్యాస్ పంపిణీ కార్యక్రమం పై ప్రభుత్వం దృష్టి సారిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రౌతు కామ నాయుడు దన్నాన రామచంద్రుడు తదితరులున్నారు.

మాదక ద్రవ్యాల అలవాటుతో బానిసలుగా మారేందుకు ఎంతో సమయం పట్టదు

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : విద్యార్థులు, యువతను సన్మార్గంలో నడిపి, వారిలో వ్యక్తిత్వ వికాశం, కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగుపర్చి, ఉన్నత లక్ష్యాలను సాధింపజేసేందుకు విజయనగరం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఎస్ కన్వెషన్ సెంటర్ లో మెగా ఇంపాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ముఖ్య అతిధిగా హాజరై, రోటరీ క్లబ్ సభ్యులు, ఇతర ప్రముఖులతో కలిసి జ్యోతి ప్రజ్వలనం చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ - నేడు సమాజం ఎదుర్కొంటున్న సమస్యల్లో యువత మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారడమన్నది ప్రధాన సమస్యగా మారిందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన యువత ఏవిధంగా చెడిపోతున్నారో వివరించి, వారిని తిరిగి సన్మార్గంలో నడిపేందుకు జిల్లా పోలీసుశాఖ "సంకల్పం" అనే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని కళాశాల్లో నిర్వహించి, మాదక ద్రవ్యాల వినియోగం యువతపై ఏవిధంగా చెడు ప్రభావాన్ని చూపిస్తున్నది. వారి జీవితాలను, కుటుంబాలను ఏవిధంగా అస్తవ్యస్తం చేస్తున్నదన్న విషయాలు సులువుగా అర్ధమయ్యే విధంగా చిన్న చిన్న వీడియోలను ప్రదర్శిస్తున్నామన్నారు. అదే విధంగా మత్తు పదార్థాలు యువత శరీరం, నాడీ వ్యవస్థపై దుష్ప్రభావాన్ని ఏవిధంగా చేస్తుందో పవర్ పాయింట్ ప్రజెంటేషనుతో వివరించి, యువతలో చైతన్యం తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు.యువత ఒకసారి డ్రగ్స్ ను వినియోగిస్తే ఏమీ కాదన్న భ్రమలో ఉంటారని, కాని డ్రగ్స్ ఒకసారి వినియోగించిన తరువాత మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారడానికి ఎంతో సమయం పట్టదన్నారు. తోటి స్నేహితులు ప్రోద్భలంతోనో, డ్రగ్స్ తీసుకొంటే ఏవిధమైన ఆనందాన్ని పొందవచ్చునో తెలుసుకోవాలన్న ఆసక్తి, స్నేహితులు హేళన చేస్తారనో, చులకనగా చూస్తారన్న భావనతోను వారి ఒత్తిడికి తలొగ్గి, మాదక ద్రవ్యాలను సేవించడం, వాటికి అలవాటు పడి, చివరకు బానిసలుగా మారుతారన్న వాస్తవాన్ని యువత గుర్తించలేకున్నారన్నారు. డ్రగ్స్ వినియోగాన్ని తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వాలు మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రత్యేకంగా చట్టాలను రూపొందించి, శిక్షలను కఠినతరం చేసారన్నారు. హత్య చేసిన నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష విధించి,14 సం. ల జైలు జీవితం తరువాత జైలు నుండి విడుదల చేస్తుంటే, గంజాయి, ఇతర మత్తు పదార్థాలతో పట్టుబడిన నిందితులకు గరిష్టంగా 20సం.లు వరకు శిక్ష విధిస్తున్నారంటే ఈ తరహా నేరాలు, చట్టాల తీవ్రతను ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసలైన యువకులు డ్రగ్స్ కు కొనుగోలు చేసేందుకు డబ్బులు లేక చిన్న చిన్న దొంగతనాలకు పాల్పడి నేరస్థులుగా మారుతున్నారన్నారు. నేరస్థులుగా మారిన వారిపై పోలీసు నిఘా ఉంటుందని,వారు ఏ ఉద్యోగంలో చేరినా, విదేశాలకు వెళ్ళాలనుకున్నా పోలీసు వెరిఫికేషనులో వారి నేరచరిత బయటపడుతుందని,తద్వారా ఉపాధి, అవకాశాలు కోల్పోతారన్నారు. యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా ఉండాలని, ఒకవేళ అలవాటు పడితే ఎటువంటి సంకోచం లేకుండా డీ అడిక్షన్ సెంటరులో ప్రాథమిక స్థాయిలో చికిత్స పొందితే, వాటినుండి బయట పడవచ్చునని జిల్లా ఎస్పీ అన్నారు. భవిష్యత్తులో డ్రగ్స్ వినియోగదారులు, అమ్మేవారి, సరఫరా చేసేవారి సమాచారం సేకరించేందుకు ఆర్టీసి కాంప్లెక్సులు, రైల్వే స్టేషన్లు మరియు ఇతర ముఖ్య ప్రాంతాల్లో డ్రాప్ బాక్సులను కూడా ఏర్పాటు చేస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ జిల్లా కన్వీనరు డా. ఎం. వెంకటేశ్వరరావు, రోటరీ అధ్యక్షులు జి. వినోద్ కుమార్, శ్రీనివాస సోను, సీతం కాలేజ్ ప్రిన్సిపాల్ శశిభూషణరావు, ప్రముఖ మోటివేషనల్ స్పీకరు గంప నాగేశ్వరరావు, సెక్రటరీ బి. నాగ ప్రకాష్, జగన్ గురూజీ, రవి మండ పాల్గొని, యువతను ఉద్దేశించి ప్రసంగించారు. రోటరీ క్లబ్ తరుపున విశిష్ట సేవలందించిన రోటేరియన్స్ లను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సత్కరించి, జ్ఞాపికలను అందజేసారు. ఈ కార్యక్రమంలో విజయనగరం మరియు ఇతర జిల్లాల నుండి విచ్చేసిన రోటేరియన్స్, పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.